QJ R-4-TE

# యేసు పునరుత్థానపు చర్చ. శీర్షిక – 4.

**అనౌన్సర్:** నజరేయుడైన యేసు సిలువ వేయబడి, ఘనముగా సమాధి చేయబడి, మూడవ దినమున మరణమునుండి లేచినాడని క్రైస్తవ సంఘము రెండు వేల సంవత్సరముల నుండి ప్రకటించు చున్నది.

**డా. క్రైగ్ ఏ. ఏవాన్స్,** : దానికి తగిన సాక్ష్యాదారాలు ఉన్నాయి, మూలాధారాలున్నాయి, ఈ విషములు తటతెల్లము గావించబడుతున్నవి. ఈ సాక్ష్యాలు భలమైన పండితునిగా నా అభిప్రాయము.

**అనౌన్సర్:** ఐతే కొందరు మాత్రం యేసు సిలువలో మరణించక కేవలం స్పృహ మాత్రమే కోల్పోయాడు అందుకే సమాదిలోనుండి లేచి రాగిలిగినాడాని అంటున్నారు. మరికొందరు ఆధునిక పండితులు యేసు సిలువపైనుండి చెత్తకుప్పలో పడవేయబడగా వీదికుక్కలు తినివేసినవి అంటున్నారు. యేసు "పునరుత్థాన ప్రత్యేక్షతలనేవి" కేవలం మతభ్రమలని, దుఃఖము వలన కలిగిన ధర్శనాలని, యేసు శారీరకముగా ప్రత్యక్షము కాలేదని అంటున్నారు.

**డా. ఎడ్విస్ యమౌచి,** : పునరుత్థానం నిజంగా జరిగియుండక పోతే మేము ఇక్కడకు వచ్చి దీనిని చర్చించము. క్రైస్తవ ఉద్యమం అభివృద్ధి చెంది ఉండేదికాదు.

**డా. గేరి హెబెర్మాస్:** నాస్తికునిగా పదేళ్ళు జీవించానుజీవితానికి అర్ధంలేదని తలుస్తుండే వాడిని. న సందిపై ఆకులు చెదరి పడుతూ నా కథ ముగిసిపోతుందనుకున్నాను. దీనికర్ధం ఉన్నదా? ప్రత్యేకముగా పునరుత్థానంపై పరిశోధనలు ప్రారంభించాను. మీకు తలుసా? ఈ పరిశోధన ఎటువైపు వెల్తున్నదా అని కొన్ని

సార్లు ఆలోచిస్తుండేవాడిని. చివరికి నేనీ కారడవిలోంచి, నిరాశలో నుంచి బయటపడ్డాను. నాకైతే, జీవితానికొక అర్థమున్నదని పునరుత్థానం చెప్పింది. యేసు క్రీస్తు మృతులలోంచి లేపబడినందున మనకు నిత్య జీవము లభించింది.

**అనౌన్సర్:** చరిత్రలో లభించిన క్రైస్తవ మరియు ఇతర సాక్ష్యాదారాలు మనకు యేమని తెలుపుతున్నవి?

**డా. విలియం లేన్ క్రైగ్, :** మనం యేసును, యేసులనే ఉండనివ్వాలి. ఆయనను తనను గురించి తానే చెప్పుకోనివాలి. లేకపోతే, మీ సొంత అభిప్రాయాలను ఆయనకు ఆపాదించి, ఆయన్ను మంచి వానిగా చూపే ప్రయత్నం చేస్తారు. ఇలా చేస్తే మీ లాగే కనిపించే యేసు దీన్లోంచి బైటకొస్తాడు.

**అనౌన్సర్:** యేసు క్రీస్తు నిజంగా మృతులలోంచి లేచాడని ఈ సాక్ష్యాదారాలు నిరూపించడం వలన మీ జీవితం ఏవిదంగా మారిపోతుంది?

**డా. డారెల్ బోక్:** యేసు, ఆయన చెప్పిన వ్యక్తియే ఐతే. అందరం ఆయనకు లెక్క అప్పగించవలసి వస్తుంది. ఇది ఎంతో భాదాకరమైన విషయం.

**అనౌన్సర్:** జాన్ ఆంకర్ బర్గ్ షోయొక్క ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొని ప్రసిద్ధ చరిత్రకారులు, వేదాంత పండితులు భూగర్భ శాస్త్రజ్ఞుల చర్చలను తప్పక చూడండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :స్వాగతం, క్రీస్తు మృతుల్లోంచి లేచాడా అనే అంశాన్ని మనం పరిశీలిస్తున్నాం. ఏ ఆధారాల్ని బట్టి క్రీస్తు మృతుల్లోంచి లేచాడని చెబ్తున్నారు. విమర్శక పండితులందరు అంగీకరించిన నాలుగు చరిత్ర సత్యాలను డా. విలియం లేన్ క్రైగ్వివరిస్తున్నాడు, వినండి.

**డా. విలియం లేన్ క్రైగ్, :** నజరేయుడైన యేసు నిజంగా మృతుల్లోంచి లేచాడా లేదా అనే అంశాన్ని నిరూపించడానికి విశ్వాసనీయుడైన చరిత్ర కారుడు నాలుగు ముఖ్యమైన చరిత్రాంశాలను ఇక్కడ నిరూపించవలసి యున్నది. వీటిల్లో మొదటిది యేసు మర్యాదగా సమాధి చేయబడటం. ఆతర్వాత రెండవది, యేసు శూన్య సమాధి చేయబడటం. మూడవది, యేసు సమాధిలోంచి లేచి ప్రజలకు కనబడటం. ఇక నాలుగవది, యేసు మృతుల్లోంచి లేచాడని శిష్యులు నమ్మడానికి గల కారణం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :గతవారాలలో ఈ అంశాలకు సాక్ష్యాదారాలను తెలియ జేశాము. అపనమ్మకస్తులు దీనికి ఎలా స్పందిస్తారో ఈ రోజు చర్చించుకుందాం. క్లుప్తంగా, యేసు క్రీస్తు పునరుత్థానానికి సంభందించిన ఇదు సహజ కారణాలను బైబిలు పండితులు ప్రస్తుతం ప్రతిపాదిస్తున్నారు. యేసు క్రీస్తు పునరుత్థానం గురించి భోదించే, సుప్రసిద్ధ పండితులలో ఒకరైన డా. గేరి హబెర్మాస్ చెబుతున్నాడు.

**డా. గేరి హెబెర్మాస్:** చారత్రకంగా, మనవద్ద ఐదు ముఖ్యమైన సహజసిద్దాంతాలున్నాయి. మోసపు సిద్ధాంతాలు మనవద్ద రెండు ఉన్నాయి. యేసు శరీరాన్ని శిష్యులు దొంగిలించారని వారు చెబుతున్నారు. కనిపించాడని అబద్ధమాడారన్నారు. మరొకరు, యేసు శరీరాన్ని ఏదో చేశారన్నారు. మూడవది యేసు సిలువపై మరణించలేదన్నారు. నాలుగవది, శిష్యులు భ్రమపడినారన్నారు. మరికొందరు పురాతన కాలపు

పండితులు, ఇది ఏదో పుక్కిట పురానంలాగా వచ్చిందని, చరిత్రలో యేసు క్రీస్తు పునరుత్థానం నిజంగా జరగలేదని చెబుతున్నారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :సరే మీరు క్రైస్తవాలు కాక పోతే, ఆ సహజసిద్ధాంతాలలో ఒక దాన్ని అన్వయించి, యేసు పునరుత్థానానికి ఉంటే, పండితులు సాక్ష్యాదారాలను బట్టి ఈ ప్రత్యామన్యాయ సిద్ధాంతాలు తప్పు అని నిరూపించి, యేసు మృతుల్లోంచి లేచాడని ఎందుకు చెబుతున్నారో ఆ వాదాల్ని దొంగిలించి, ఆయన కనిపించాడని అబద్ధమాడారనే కధను పరిశీలిద్దాం.

**డా. గేరి హెబెర్మాస్:** మొదటి మోసపు సిద్ధాంతమేమిటంటే, శిష్యులు యేసు శరీరాన్ని దొంగిలించడం, ఆ తర్వాత ఆయన కనిపించడం అబద్ధమని చెప్పడం. ఈ సిద్ధాంతాన్ని రెండొందల సంవత్సరాలుగా ప్రసిద్ధ పండితులు ఎవ్వరూ సమర్ధించడం లేదు. ఆదికాలంలో ఇది సుప్రసిద్ధ సిద్ధాంతం, ఇదే క్రొత్త నిబంధనలో ఉన్నది. ఐతే, పలువురు పండితులు అనేక కారణాలను బట్టి దీనిని అంగీకరించడంలేదని కుంటున్నాను. శిష్యులు మాత్రం పునరుత్థానుడైన యేసు తమకు కనిపించాడని నమ్మారు. శవాన్ని దొంగిలించి, కనిపించాడని బొంకి, చూశామనుకోవడం సాధ్యమా? కనుక ఈ సిద్ధాంతం నిలువదు. ఎందుకంటే, శిష్యులు యేసును చూశారని అందరూ నమ్ముతున్నారు.

రెండవదిగా, వారు మారు మనసు పొందడం. యేసు కోసం మరణించేటంతగా వారు మనసులు మారాయి. ఇది అబద్ధమనీ, పెద్ద మోసమనీ చెప్పగలరా? యాకోబుకు పౌలుకు, యేసు కనిపించడం అబద్ధమని నిరూపించబడిందన్నారు. యాకోబు, పౌలు ఈ విషయంలో అబద్ధం చెప్పారని విమర్శకులు ఎలా

నిరూపించగలరు? ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ఐతే ఇక్కడ విమర్శకుడు "నేనుదాన్ని లెక్క చేయను ఎవ్వరూ దానంగీకరించరు" అంటున్నట్లున్నది. ఇది చరిత్ర సిద్ధాంతాలలో ఒకటి!

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :క్రైస్తవేత్తరులు యేసు పునరుత్థానం విషయంలో ప్రతిపాదించిన రెండవ సహజ సిద్ధాంతం ఇది శరీరాన్ని శిష్యులు దొంగిలించి ఉండకపోతే, మరెవ్వరో శరీరాన్ని దొంగిలించి ఉండాలి. అక్కడ తోటమాలి గాని మరో అజ్ఞాతవ్యక్తి గాని యేసు శరీరాన్ని దొంగిలించి ఉండాలి. పండితులు దీన్ని గురించి ఏమంటున్నారు?

**డా. గేరి హెబెర్మాస్:** తర్వాతి ప్రయత్నం, శిష్యులు కాక మరెవ్వరో చేశారనడం. వంటవాడు చేశాడనడం. ఎవరో ఒకరు. యోహాను సువార్త తోటమాలిని సూచిస్తుంది. ఎవరో అజ్ఞాతవ్యక్తి శరీరాన్ని తీసుకొనిపోయాడనికూడా మనం చెప్పవచ్చు. అది ముఖ్యాంశం కాదు. శిష్యులనుండి దూరం చేస్తున్న ఈ రెండవరకం మోసంలోని పెద్ద సమస్య ఏమిటంటే, శిష్యుల అనుభవం ఇక్కడ చర్చించా బడటం లేదు. శిష్యుల అనిభావాన్ని సరిగా పరిశీలించని సిద్ధాంతాన్ని మనం వాడుకోకూడదు, ఎందుకంటే పునరుత్థానుడైన యేసును చూశామని శిష్యులు నమ్ముతున్నారు. మరెవ్వరో శరీరాన్ని తీసుకు పోతే ఇలా చెప్పగలరా?

మనం, ఇలా చెప్పవచ్చు రెండవ మాసంలో, అనగా శిష్యులు కాక మరెవ్వరో శరీరాన్ని ఎత్తుకు పోయారనే సద్ధాంతంలో, శూన్య సమాధి మాత్రమే మనకు మిగిలి ఉన్నది. వారి అనుభవాల్ని గురించి ఏమీ వ్రాయబడలేదు. మారు మనస్సు గురించి ఏమీ వ్రాయబడలేదు. ఇప్పుడు, విమర్శకు మరలా "నేను ఆ సంగతి చెప్పలేదు కదా?" అంటాడు. మీకిక ఏం చెయ్యాలో తోచదు. మోసపు సిద్ధాంతాలు రెంటిని వాదులుకోవాల్సిందే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: :ఇక్కడ డా. గేరి హబెర్మాస్ ప్రసంగంలో యేసు సోదరుడైన యాకోబు, పౌలుల గురించి చెప్పినప్పుడు అతడి ఉద్దేశం ఎందరికి అర్థమయ్యిందో నాకు తెలియదు. ముందుగా, పునరుత్థానానికి ముందు ఈ ఇద్దరు ఎందుకాంత ముఖ్యమైన ఆధారాలనందిస్తున్నారో చెప్పమన్నాను.

డా. గేరి హెబెర్మాస్: చూడండి. హిస్టీరియోగ్రఫీలో సిగ్గుపరిచే అంశం ఉంటుంది. మీరేదైనా ముఖ్యమైన అంశాన్ని చెబుతూ దీన్లో ఏదో బలహీనత ఉందని ఒప్పుకుంటే, ఆకాలంలో, సమయంలో జరిగిన దేనినో అది సూచిస్తున్నదన్నమాట. యోహాను 7 యాకోబు ఆయనను నమ్మలేదన్నది మొదటి మూడు సువార్తలు, యేసు ఇంటికి వచ్చినప్పుడు, ఆయన తోబుట్టువులు ఆయన్ను విశ్వసించలేదన్నాయి.

యేసుతో ఉన్న వ్యక్తి ఆయన్ను విశ్వసించక పోవడం ఆశ్చర్యమనిపిస్తున్నది. యేసు క్రీస్తుతో కలిసి పెరిగిన వ్యక్తి ఇక్కడ ఆయనను నమ్మడం లేదు. యాకోబుకు చెప్పాల్సిన పన్లేదు. నేరుగా చూస్తున్నాడు. ఎన్నిసార్లు చూశాడో కదా, ఓహ్! దీన్ని నమ్మలేకున్నాను. యాకోబు మొదట్నుంచి మంచివాడు. ఓహ్! అతడే నమ్మలేదు!

క్రొత్త నిబంధనలో కొన్నిపేజీలు తప్పితే, యాకోబు ఎక్కడున్నాడు? ఆది సంఘంలో అతి పెద్ద సంఘానికి అతడు పాస్టరు. అపోస్తలుల కార్యములు 15 లో పేతురు మాట్లాడాడు, పౌలు మాట్లాడాడు. చివరి మాట ఎవరు చెప్పారు? ఇద్దర్లో ఒకరు, ఔనా? కాదు. యాకోబు గ్రంధంలో మీరు అతడి అధికారంలో ఉంటారు. యేరూషలేము పట్టణంలో అతడి మాటల్ని వినాల్సిందే. అతడు పాస్టరు.

ఐతే, అవిశ్వాసిగా ఉన్న ఇతడు, ఆది కాలపు పెద్ద పాస్టరుగా ఎలా మారాడు? పౌలు దానికి మొదట కొరింథీ 15:7 లో జవాబిచ్చాడు. యేసు, యాకోబుకు కూడా కనబడ్డాడన్నాడు. అవిశ్వాసిని పాస్టరుగా మార్చిన వంతెన ఉన్నాడని పౌలు చెప్పక పోయినా, అది ఉందని, నేను నమ్ముతానని రెజినాల్డ్ ఫుల్లర్ అన్నాడు,

ఎందుకు? యేసు కనబడకపోతే - 1) యాకోబు మారాడని నేను నమ్మలేదు దానికి ఎలాంటి కారణం లేదు. 2) యేసు శిష్యునిగా ఉన్న ఇతడు తర్వాత పాస్తారుగా ఉన్నత పదోన్నతిని పొందాడు. కనుక ముగింపుగా, యాకోబు మారు మనస్సు పొందడానికి, తర్వాత ఆది సంఘంలో పదోన్నతి పొందడానికి పునరుత్థానమే కారణమనే ఆధారాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :అనేకులు, అపోస్తలుడైన పౌలు క్రైస్తవునిగా ఎందుకు మారిపోయాడో తెలుసుకోలేకపోతున్నారు. అనేక సహజ కారణాల్ని చెబుతున్నారు గాని, పౌలు చెప్పిన మాటే సరిగా ఉన్నది. దాన్ని గురించి చెప్పండి.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది. పౌలు సాక్ష్యం ఇక్కడ ఉన్నది. దాన్నందరూ అంగీకరిస్తారు, ఎందుకంటే, "పౌలు రాగానే సువార్తలు బైటికెళ్లాయనే" మాటను తరగతిలో విద్యార్థుల కెప్పుడూ చెబుతుంటాను. ఐతే ఆ మాటను మనం పూర్తిగా నమ్మకూడదు. సువార్తలని పరిశీలించాలి. మనకు పౌలున్నాడు. పౌలు పేరుతో ఉన్న 13 పత్రికలలో, విమర్శకులందరు ఐదునుండి ఎనిమిది పత్రికలను అంగీకరిస్తున్నారు. ఉదాహరణకు పౌలు స్వయంగా చెప్పాడు. ఫిలిప్పీ పత్రికలో తాను సంఘాన్ని హింసిస్తున్నానని వ్రాశాడు. అతడు హెబ్రీయులకు హెబ్రీయుడు, పరిసయ్యుడు, క్రైస్తవులకు విరోధి చేస్తున్నాననుకున్నాడు. స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపినప్పుడు అతడి దుస్తులను పౌలు పాదములవద్ద పెట్టారని అపోస్తలులకార్యముల గ్రంథం చెబుతున్నది. కనుక పౌలు కూడా అవిశ్వాసియే. అతడికి గమాలియేలు హీబ్రూ అధ్యయనంలో Ph. D. పట్టానిచ్చి, అధికారాన్నిచాడని మీరనవచ్చు. అతడు సామర్థ్యశాలి. క్రైస్తవుల్ని హింసించేందుకు ఎన్నికయ్యాడు. ఇప్పుడు

పునరుత్థాన క్రీస్తును కలిశాడు "నీవు నాక్కావాలి" అని యేసు చెప్పాడు. పౌలు పునరుత్థానుడైన క్రీస్తును చూచిన తర్వాత ఆది సంఘంలో గొప్ప మిషనరీగా వేదాంత పండితునిగా మారిపోయాడు.

ఇక్కడ, ఏమిజరిగిందో పౌలు స్వయంగా సాక్ష్యమిస్తున్నాడు. మొదట కొరింథీయులు 15:8 లో అందరికీ కడపత ఆ కాలమందు పుట్టినట్టున్న నాకునూ (ఆయన) కనబడెను, అని వ్రాస్తున్నాడు. కొన్ని అధ్యాయాలకు ముందు, అదే పుస్తకం 9:1 లో, నేను అపోస్తలుడను కానా? యేసును చూడలేదా? అన్నాడు. పౌలు రచనల్లో మొత్తంగా పునరుత్థానమే కీలకం. యేసునాకు ప్రత్యేకంగా కనిపించాడు. చూడండి, దేవుడు పౌలుపై చూపిన కృపను పౌలు ఎన్నడు మరిచి పోలేదు. పూర్వ అధ్యాయాలలోంచి నన్ను వెలుపలికి తెచ్చి పునరుత్థానుడైన యేసు అతడికి కనిపించక పోతే, పౌలు మారిపోయి ఉండేవాడు కాదు, సాక్షిగా ఉండేవాడు కాదు. అతడు మారాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మనమీ సాక్ష్యాన్ని మనసులో ఉంచుకుని యేసు పునరుత్థానాన్ని వివరించడానికి అవిశ్వాసులు ప్రతిపాదిస్తున్న ఒక ముఖ్యమైన సిధాంతాన్ని పరిశీలిద్దాం. దీనిపేరు మూర్ఛ సిద్ధాంతం. యేసు సిలువపై మరణించలేదని, కేవలం మూర్ఛపోయాడని చెప్పడం. డా. గేరి హాబెర్మాస్ వివరిస్తాడు,

**డా. గేరి హెబెర్మాస్:** ఈ మూర్ఛ సిద్ధాంతం 1700 లో ప్రజల మధ్య ప్రసిద్ధి పొందింది. ఆ తర్వాత 1800 మొదటి భాగంలో దావీదు స్ట్రాస్ దీన్ని ఖండించేవరకూ ప్రజలు దాన్ని ఒప్పుకున్నారు. దాన్ని చర్చించేందుకు ముందు, ఆకాలంలో వైద్యం కూడా రంగంలో ప్రవేశించిందని మీకు తెలుపుతున్నాను. ఇదిగో, సిలువ మరణం అనగా సిలువపై ఊపిరాడక చనిపోవడం. సిలువ మరణం, యేసు క్రీస్తు విషయంలో గుండె గాయం వలన కలిగింది. ఆయన ముందే మరణించకుంటే ఈ గాయం చంపుతుంది.

మళ్ళీ స్ట్రాప్స్ ను చూద్దాం. వైద్యం సంగతి అప్పటికి తెలియక పోతే, స్ట్రాప్స్ ను మనం కలిపితే, ఇతడు మూర్ఛ సిద్ధాంతాన్ని గెలిచేశాడు. దాన్నంగీకరించలేదు కచ్చితంగా వ్యవహరించడం లేదని విశ్వవిధ్యాలయం నుండి పెన్సను ఇచ్చి పంపించేసారు. ఐతే యేసు జీవితం అనే దాన్ని తిరస్కరించాలన్నాడు. మూర్ఛలో పునరుత్థానుదిన యేసుకాక బ్రతికున్న యేసు కనబడతాడు - దాన్నెలా వివరించాడు.

యేసు సిలువపై మరణించి యుండాలి. మరణించలేదు, సమాధిలో చనిపోయి యుండాలి, చనిపోలేదు యేసు రాతిని దొర్లించడం అసాధ్యం. అది సాధ్యమే దొర్లించాడు. ఐతే, స్ట్రాప్స్, కావలి వారున్నారని నమ్మలేదు. ఉన్నారని నమ్మేవారికోసం, అతడు మరొక సిద్ధాంతాన్ని సృష్టించాడు. ఇక్కడ స్ట్రాప్స్ కు ఒక సమస్య. యేసు సిలువపైన చనిపోలేదు. సమాధిలో చనిపోలేదు. రాతిని దోర్లించలేడు, యేసు శిష్యుల వద్దకు వచ్చాడు [టక్, టక్, టక్] తలుపుపై తట్టాడు. ఆయన ఎలా కనిపిస్తాడు? ఆయన మానవుడు సిలువ శిక్ష, రక్తగాయాలు మళ్ళీ తెరుచుకున్నాయి. తలలోంచి కారుతున్న రక్తం. జుత్తు కడగాబడలేదు. రక్తం చెమట కలిసిపోయాయి. ప్రక్కలోని గాయం తెరుచుకుంది. వీపు వంగింది, కుంటుతున్నాడు. రక్తహీనత [టక్, టక్, టక్] "మృతులలోంచి లేస్తానని చెప్పానుకదా!"

మూర్ఛ సిద్ధాంతంలో లేచిన క్రీస్తు కాక, సజీవుదిన క్రీస్తు ఉండటమే సమస్య అని స్ట్రాప్స్ చెబుతున్నాడు. స్ట్రాప్స్ పునరుత్థానాన్ని నమ్మడం లేదు కానీ శిష్యులు నమ్మారని గ్రహించాడు. మూర్ఛత్వం మనల్ని A నుండి B కి చేర్చదు. ఇలాంటి యేసు లభిస్తాడు, "ప్రభువా! లోనికి రా! కుర్చీలో కూర్చో, నీళ్ళందివ్వు, డాక్టర్ని పిలువు".

వేరు విధంగా చెప్పాలంటే, ఆయన లేచాడని చెప్పడానికి ముందు శిష్యులు డాక్టర్ని పిలిపించి ఉండాలి, ఎందుకంటే పేతురు ఒక మూలలోంచి అరుస్తున్నాడు. "ఇదిగో నేనూ ఒక రోజున పునరుత్థాన శరీరంతో ఉంటాను". ఇది, యేసు పునరుత్థానానికి అధికంగా జోడించబడింది - విశ్వాసులు లేపబడతరనే సంగతి. ఇత,

స్ట్రాప్స్, చనిపోయిన విశ్వాసులు తిరిగి లేస్తారని నమ్మడం లేదు. సమాధి వద్ద కావలి వారున్నారని యేసు పునరుత్థానుడై లేచాడని నమ్మడం లేదు. ఐతే, శిష్యులు విశ్వసించారనకపోతే ఈ సిద్ధాంతం పనిచెయ్యదు. ఇక్కడ సమస్య ఏమంటే, యేసు కేవలం స్పృహతప్పాడని మనం చెబితే, శిష్యులు పునరుత్థానుడైన యేసును చూశారనే వాదం నిలువదు.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :తర్వాత, యేసు క్రీస్తు శిష్యులకు కలిగిన అనుభవాన్ని వివరిస్తున్న అవిశ్వాసులు నాలుగవ సహజ వివరణగా శిష్యులు యేసును చూసినట్లుగా భ్రమపడినారంటున్నారు. ఇక్కడ యేసు క్రీస్తు తన శిష్యులకు మామూలు మానవ శరీరంతో కనపడలేదు గానీ యేసును చూసినట్లు వారు భ్రమపడ్డారంటున్నారు. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** భ్రమ సిద్ధాంతంలో ఏదైనా లోపం ఉన్నదా? దీన్లో ఉన్నన్ని లోపాలు మరోదాన్లో లేవు.

మొదటి సమస్య. ఒక సమూహములోని ఇద్దరికీ ఒకేసారి ఒకేరకం భ్రమ కలుగదు. భ్రమ అనగా మనం దాన్ని దృఢంగా నమ్మి, దానికి తగిన మానసిక చిత్రాన్ని రూపొందిస్తాం. ఇద్దరికి ఒకే కల రానట్లే, ఇద్దరు ఒకే రకంగా భ్రమపడలేరు. కనుక, పలువురికి యేసు కనిపించాడని చెబుతున్నట్లైతే, మొదటి కొరింథీ 15:3 లోలా యేసు కనిపిస్తే, అది భ్రమ కాదు, భ్రమ గుంపులకు కలగదు.

రెండవదిగా, శిష్యులు దాన్ని నమ్మలేదు. లేఖనాల్తోపాటు మనస్తత్వ శాస్త్రజ్ఞులు అందరూ కూడా, యేసు సిలువ శిక్ష తర్వాత శిష్యులెవ్వరూ సంతోషంగా ఉండలేరని అంగీకరించారు. ప్రియమిత్రుడు, జీవనోపాధి, సమస్తం

నాశనమయ్యింది. వారు పునరుత్థానాన్ని ఎదురుచూస్తూ ఇలాంటి దృశ్యాన్ని చూశామను కుంటున్నారు కనుక రెండవది, వారి మనసిప్పుడు సరిగా లేదు.

మూడవది, అన్నింటికన్నా ఘోరమైనది దీన్లో అనేక వ్యక్తులు సమయాలు, స్థలాలు. ఇక్కడ పురుషులు స్త్రీలు ఉన్నారు. ఇంటిలో, వెలుపల, నడుస్తూ నిల్చుని, సమస్తం. సమస్య ఏంటంటే, ఇంతమంది ప్రజల్లో ప్రతి ఒక్కరూ, వ్యక్తిగతంగా ఒకేరకమైన భ్రమకు లోనయ్యారనే సంగతిని నమ్మడం చాలా కష్టం. ఈనాడు మనం భ్రమపడేవాళ్ళనే చూడము. ఆనాడు వారికి కోరినంతనే భ్రమ కలిగింది. ఇదే ఇక్కడ పెద్ద సమస్య.

నాలుగవ సమస్య, వారు నిజంగానే భ్రమ పడినట్లైతే, శూన్య సమాధి విషయంలో కూడా సమస్య వస్తుంది. సమాధి కాళీగా ఉండదు. కనుక నాయకులు, మనకు ఇక్కడ ఒక సమస్య ఉన్నదన్నారు. ఐతే, విమర్శకులు ఏబైరెధినాల తర్వాత శవం ఎలాగుంటుందని అడిగారు. ఐతే ఇదేమీ పెద్ద సమాధి కాదు. శవం సిలువ వేయబడినట్లుంటుంది. ఇదిగో చీలలు. ఈయన యేసు, వాదం ఎగిరిపోతుంది కనుక శూన్య సమాధి భ్రమకు మరణఘాతం.

భ్రమలు జీవితాలను మార్చవు. కలకలానికి మార్చలేవు. నా స్నేహితుల్లో ఇద్దరు భ్రమలు కలుగుతున్న వ్యక్తులను పరిశీలిస్తూ, ప్రజల మనస్సులో ఉన్న ఆ భ్రమల్ని బాగుచేయగలిగారు. దానిని సరి చేసేలా వారితో మాటలాడి, భ్రమల్లోంచి వారిని బైటకు తీయగా వారు ఇలాగాన్నారు. తప్పును నిరూపించారు. ప్రజలంటారు, "అలాంటి పనులు జరగవు నా స్నేహితులు చూడలేదు వాల్లుదాన్ని చూడక పోతే, తాము దాన్ని చూడలేదనే సంగతిని వాళ్ళు ఇతరులతో చెబుతారు. ముఖ్యంగా పునరుత్థానం వంటి విచిత్రమైన సంగతిని వారు జీవితాల్ని మార్చారు.

ఇది సమస్యలున్నాయి. రెండింటిని త్వరగా చెబుతున్నాను యాకోబు, పౌలు. వారిని మనస్సు స్థిమితంగా లేదు. యాకోబు, విశ్వసించిన శిష్యుడు. పల్లునూరడం మాని, పునరుత్థానుడైన తన సోదరున్నెలా అంగీకరిస్తాడు? యూదామత Ph. D. పండితుడు పౌలు క్రైస్తవ సిద్ధాంతాలను నమ్మి మిషనరీగా మారిపోవడానికి ఏది కారణం? వారిలో ఏ ఒక్కరైనా పునరుత్థానుడైన యేసును చూడాలని ఆశించారని చెప్పలేము.

ఏడు విమర్శలు, కొంచం ముందుకెల్దాం. అనేక సమస్యలున్నాయి. ఐతే మతి భ్రమకు సంభందించిన సమస్యల్ని చెబుతున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** :మతి భ్రమ సిద్ధాంతాన్ని తిరస్కరించేందుకు మరొక ముఖ్య కారణ ముందని డా. క్రైగ్ చెబుతున్నాడు. వినండి.

**డా. విలియం లేన్ క్రైగ్, :** మతిభ్రమ సిద్ధాంతంలోని మరొక సమస్య ఏమిటనగా అది సరిగా వివరించలేక పోతున్నాది. ప్రత్యక్షతలకు వివరణగా దాన్ని అందించారు. ఐతే, యేసు లేచాడని శిష్యులెందుకు నమ్ముతున్నారో అది వివరించడంలేదు. చూడండీ, మరణం తవాత జీవం గురించిన యూదుల విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుంటే, మరణించిన నీతిమంతుల ఆత్మలు, అంత్యకాలంలో యేసు పునరుత్థానం వరకు పరలోకంలో ఉంటాయని నమ్ముతూ, యేసు చనిపోయిన తర్వాత పరలోకంలో, అబ్రహాము రొమ్మున ఆనుకొని ఉన్నాడనేవారు. కనుక, వారు యేసును గురించి భ్రమ పది యుంటే, దేవుడు యేసును హెచ్చించి, అంత్య కాలంలో పునరుత్థానం జరిగే వరకు పరలోకంలో ఉంచుకున్న దర్శనాన్ని తాము చూశామనేవారు. ఐతే అధిక

పక్షం యేసు పరలోకం వెళ్ళాడని ఊహించి చెబుతున్నామనేవారు, యేసు పరలోకంలో మహిమ పరచాబడినాడనేవారు. మృతుల్లోంచి లేచాడని చెప్పేవారు కాదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :యేసు క్రీస్తు పునరుత్థానం గురించి క్రైస్తవేత్తరులు ప్రతిపాదిస్తున్న చివరి సహజ సిద్ధాంతంఏమిటనగా, గ్రాకు- రోమను పురాణాల్లో దేవుళ్లు చనిపోయి తిరిగి లేచిన కథలతో యేసు కదా పోలి ఉన్నదన్నారు. ఈ మర్మమతాలలోని కథలను క్రైస్తవులు అనుకరిస్తున్నారన్నారు. నిజానికి, పేతురు జెన్నింగ్స్ ప్రత్యేక ABC కార్యక్రమం 'The Search for Jesus' లో కొందరు పండితులు దేన్నీ ప్రతిపాదించారు. సాక్ష్యాధారాలు ఇది తప్పని నిరూపిస్తున్నాయని డా. క్రైగ్ వివరిస్తున్నారు.

**డా. విలియం లేన్ క్రైగ్, :** ABC కార్యక్రమ చర్చలో పాల్గొన్న ఒక పండితుడు, గ్రీకు - రోమను పురాణాల్లో దేవుళ్ళు చనిపోయి తిరిగి లేచిన కథలున్నందున, వ్వాటిని బట్టి ప్రధమ శిష్యులు యేసు లేచాడని చెప్పినప్పుడు, నేనెంతగానో ఆశ్చర్యపోయాను. నేనెందుకు ఆశ్చర్యపోయానంటే పందొమ్మిదవ శతాబ్దం చివరిలోనూ, ఇరవైయ్యవ శతాబ్దం ప్రారంభంలోనూ 'మతాల చరిత్ర' అని చెప్పబడిన సిద్ధాంతంలో, ఈ ఆలోచన ప్రజల మధ్య ఎంతగానో విస్తరించి పేరుప్రఖ్యాతుల్ని పొందింది. ఐతే ఈ ఆలోచన త్వరలో అణిగిపోయి, క్రొత్త నిబంధన పండితులు ప్రపంచ వ్యాప్తంగా దీనిని పూర్తిగా వదిలివేశారు. కనుక గ్రాకు- రోమను పురాణాల ఆధారంగా, శిష్యులు యసు లేచాడని నమ్ముతున్నారనే వాదం పోర్తిగా తుప్పుపట్టిపోయింది.

సాధారణంగా, నజరేయుడైన యేసును అర్థం చేసుకోవాలంటే గ్రాకు- రోమను పురాణాలు కాక, మొదటి శతాబ్దపు, పాలస్తీనా, యూదా సిదాన్తాలను యూదా మతపు నేపధ్యంలో అధ్యయనం చేసినప్పుడే, నజరేయుడైన ప్రవక్తను సరిగ్గా అర్థంచేసుకోగలమని ఈ కాలపు క్రొత్త నిబంధన పండితులు పూర్తిగా గుర్తించారు.

యోధులు మరలా యేసు క్రీస్తును అంగీకరించడం, యేసు క్రీస్తు యూదుడని గుర్తించండి ఈ సత్యాన్ని గట్టిగా నిరూపిస్తున్నది.

ఐతే మతాల చరిత్ర అనే వాదం యష్=నడుకు క్షీణించింది? ముఖ్యంగా రెండు కారణాలు. మొదటిది సమాంతర కధలన్నీ అబదాలు. నిజానికి, గ్రీకు - రోమను పురాణాలలో, పునరుత్థాననికి, శూన్య సమాధికి సంభందించి సమాంతర కధలు లేవు. చనిపోయి మళ్ళీ లేచే ఈ దేవుళ్ళకు, చారిత్రిక పురుషులకు పోలిక లేదు. మొక్కల పెరుగుదల వంటి పురాణ చిహ్నాలు వీరు. మొక్కలు వేసవి కాలంలో ఎండిపోయి చనిపోతాయి. తర్వాత వర్షాలు కురవగానే అవి మరల చిగురించి లేస్తాయి. ఈ పురాణ దేవుళ్ళను చారిత్రిక పురుషులతో పోలుస్తున్నారని అనుకోకూడదు. నిజానికి ఈ దేవుళ్ళకు పునరుత్థానం తోటి సంబంధం లేదు. తుమ్ముజ్, అడోనిస్, ఒసిరిస్ వంటి దేవుళ్ళు చనిపోయిన తరువాత, మృతుల్లోంచి సజీవులుగా రాలేదు. ఇంకా తర్వాతి జీవితంలోనే ఉన్నారు. కనుక ఈ దేవుళ్ళు, శూన్య సమాధికి, యేసు ప్రత్యక్షమైన కధనానికి ఆయన పునరుత్థానానికి సమాంతరంగా ఉన్నామని చెప్పడం ఆ సంగతి.

రెండవడిగా ఈ పురాతన పురాణ కధలకు ఆది శిష్యులకు ఎటువంటి సంబంధంలేదు. చూడండి, యూదుల మతంలో కనిపించే ఈ మర్మ కధలను వారు ఎంతగానో అసహ్యించుకుంటున్నారు. అవి దైవ దూషణ చేస్తున్నాయని సనాతనులన్నారు. నజరేయుదిన యేసు మృతుల్లోంచి లేచాడని ఆదిమ యూదులు మనస్పూర్తిగా, అనుమానం లేకుండా నమ్ముతున్నారు. ఎందుకంటే వారు ఒసిరిస్, అడోనిస్, హర్క్యూలస్ ల గురించిన కధల్ని విన్నారని చెప్పడం, మీరు చనిపోయిన E. T మరలా బ్రతికినట్లు చూపిన E. T సినిమాను చూసి, చనిపోయిన మీ స్నేహితుడు మరల బ్రతికాడని నమ్మాడ మంత వెర్రితనం. ఈ కల్పిత కధల్ని నమ్మి

యేసు మృతులలోంచి లేచాడని శిష్యులు విశ్వసించి, ఆ విశ్వాసంలోని సత్యాన్ని దృవీకరిస్తూ, చిత్రహింసలతో కూడిన మరణంలోకి వెళ్ళడానికి వారు సిద్ధపడ్డారని చెప్పడం, చరిత్ర పరంగా నిజంగా హేళన కరం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** :నేడు, రెండు రకాల ప్రజలు మాత్రమే ఈ కార్యక్రమాన్ని T. V. లో చూస్తున్నారు. యేసును అంగీకరించి పూర్తి విశ్వాసాన్ని ఆయనపై నిలిపిన వారు. లేదా నిలపని వారు. యేసును ఈ రోజు విశ్వసించాలనుకుంటే, మీలో క్రియను జరిగించి, మిమ్మల్ని క్షమించ మనండి, అలా చేస్తానని వాగ్దానం చేశాడు. అదే మీ కోరిక ఐతే, మిమ్మల్నిప్పుడు ప్రార్థనలో నడిపిస్తాను నాతో ఏకీభవించండి.

ఓ దేవా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు. యేసు ప్రభువా! నీవు దేవుని కుమారుడవని, సిలువపై నా పాపాలకు పరిహారం చెల్లించావని, నమ్మిన వారిని శుద్ధీకరించా గలవనీ గ్రహించాను. నాపై నాకున్న నమ్మకాన్ని ఇప్పుడే నీపైకి మార్చాను. నన్ను క్షమించి నాలోకి రమ్ము. నీవు మృతులల్లోంచి లేచి మరణాన్ని జయించగలవని నిరూపించినందుకు వందనాలు. నిన్ను విశ్వసించి నీవే నా రక్షకుడవని అంగీకరిస్తున్నాను. యేసునామంలో ఆమెన్!

మీరు ఇలా ప్రార్థించి ఉన్నట్లైతే, దేవుడు మీ హృదయాన్ని చూసి మిమ్ములను క్షమించి, నిత్య కాలం మీరు ఆయనతో గడిపేలా చేస్తాడని బైబిలు మనకు చెబుతున్నది. ప్రభువు నామమున ప్రార్థించిన వారందరూ తప్పక రక్షణ పొందుదురు. మీరు చేసిన పని దేవుడు చేసిన పని ఇదే.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత **John Ankerberg Show App** చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాస్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: J Ashow.org